# రాశి ఫలాలు 2025

## ప్రధాన గ్రహగతులు

**గురువు:** మే 14వ తేదీ వరకు వృషభరాశిలో ఉంటున్నాడు. మే 14 నుంచి అక్టోబర్ 19 వరకు మిథున రాశిలో, తర్వాత డిసెంబర్ 5వ తేదీ వరకు కర్కాటక రాశిలో సంచరిస్తున్నాడు. తర్వాత 2025 పూర్తయ్యే వరకు మళ్లీ మిథునంలో ఉంటాడు.

**శని:** ఈ ఏడాది మార్చి 29 వరకు శని కుంభంలో ఉంటున్నాడు. తర్వాత సంవత్సరాంతం వరకు మీనంలో సంచరిస్తాడు.

### మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం)

ఈ ఏడాది మిశ్రమంగా ఉంటుంది. ప్రథమార్ధంలో గురువు, శని, కేతువు అనుకూల ఫలితాలు ఇస్తారు. ద్వితీయార్ధంలో రాహువు శుభ ఫలితాలు ఇస్తాడు. ఆర్థికంగా పూర్తిస్థాయి విజయాలు ఉండకపోవచ్చు. కొత్త పెట్టుబడుల విషయంలో తొందరపాటు నిర్ణయాలు తగవు. మార్చి 29 నుంచి ఏల్నాటి శని ప్రభావం మొదలవుతున్నది. శారీరక శ్రమ పెరుగుతుంది. మానసికంగా ఆందోళనలు ఉంటాయి. గురు బలం కారణంగా ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోగలుగుతారు. బంధువులతో వైరం పెట్టుకోవద్దు. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణ బాధలు తీరుతాయి. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. సంవత్సరం చివరిలో భూ లాభం సూచితం. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. ఇతరులకు ష్యూరిటీలు ఇవ్వకండి. ఆర్థిక లావాదేవీల్లో ఏమరుపాటు తగదు. నిర్లిప్త ధోరణి విడనాడితే అనుకున్నది సాధించగలుగుతారు. ప్రారంభించిన పనులు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం ఓ మోస్తరుగా ఉంటుంది. ఆహార నియమాలు పాటించడం అవసరం.

**ఏల్నాటి శని ప్రభావం వల్ల కొన్ని సమస్యలు ఎదురవుతాయి. వాటిని అధిగమించడానికి రోజూ హనుమాన్ చాలీసా పఠించడం అవసరం.**

### వృషభం

(కృత్తిక 2, 3, 4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ ఏడాది అనుకూల ఫలితాలు పొందుతారు. గురు సంచారం ఓ మోస్తరుగా ఉంది. ఉద్యోగంలో మార్పులకు అవకాశం. మార్చి నుంచి ఉన్నతమైన మార్పు ఉంటుంది. శుభకార్య ప్రయత్నాలు ఫలిస్తాయి. రాబడి పెరుగుతుంది. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. పలుకుబడి పెరుగుతుంది. శని విశేషంగా యోగిస్తాడు. ఆరోగ్యం మెరుగవుతుంది. ప్రారంభించిన పనులు లాభదాయకంగా పూర్తవుతాయి. శుభ వార్తలు వింటారు. వ్యాపారులకు అదృష్టం కలిసివస్తుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు విజయవంతం అవుతాయి. స్థిరమైన ఆలోచనలు చేస్తారు. విలువైన వస్తువులు, భూములు కొనుగోలు చేస్తారు. వాహన యోగం ఉంది. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. విదేశీ యాన ప్రయత్నాలు సఫలం అవుతాయి. ఉద్యోగులు, వ్యాపారులు దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందుతారు. ఖర్చులకు తగ్గ రాబడి ఉంటుంది. ఆస్తి తగాదాలు పరిష్కారం అవుతాయి. సోదరులతో సఖ్యత నెలకొంటుంది. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**గురువు, కేతువు మిశ్రమ పలితాలు ఇస్తారు. దత్తాత్రేయస్వామి, సుబ్రహ్మణ్యస్వామి ఆరాధన శుభప్రదం.**

### మిథునం

(మృగశిర 3, 4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

గ్రహ సంచారం మిశ్రమంగా ఉంది. గురువు కారణంగా ఉద్యోగంలో మార్పులు చోటుచేసుకుంటాయి. బదిలీలు జరగవచ్చు. ఆదాయంలో హెచ్చుతగ్గులు ఉంటాయి. చాలా విషయాల్లో సందిగ్ధ పరిస్థితులు నెలకొంటాయి. ద్వితీయార్ధంలో పరిస్థితుల్లో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి. ఆదాయం క్రమేణా పెరుగుతుంది. అయితే, అందుకు తగ్గ ఖర్చులూ ఉంటాయి. తలపెట్టిన పనులు సకాలంలో పూర్తవుతాయి. సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకుంటారు. బంధువర్గం, స్నేహితుల సూచనలను పాటించి, సత్ఫలితాలను పొందుతారు. భూములు, వాహనాల విషయంలో కొన్ని ఇబ్బందులు ఎదురైనా.. పనులు నెరవేరుతాయి. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. వ్యాపారం లాభసాటిగా సాగుతుంది. సమయానికి డబ్బు చేతికి అందుతుంది. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. మానసిక ప్రశాంతత ఉంటుంది. ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. మొత్తంగా ఈ ఏడాది శుభప్రదంగా ఉంటుంది.

**తరచూ నవగ్రహ ఆలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేసుకుంటే మంచిది. నరసింహస్వామి ఆరాధన చేసుకోండి.**

### కర్కాటకం

(పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈ ఏడాది సింహభాగం శుభఫలితాలు పొందుతారు. గురువు అనుకూల ఫలితాలు ఇస్తాడు. సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. మానసికంగా దృఢంగా ఉంటారు. ప్రతి పనిలోనూ విజయం సాధిస్తారు. శత్రువులపై విజయం సాధిస్తారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను కలుసుకుంటారు. ఉద్యోగులకు మంచి అవకాశాలు వస్తాయి. ఏడాది ద్వితీయార్ధంలో గురువు వల్ల స్వల్ప సమస్యలు రావొచ్చు. అయితే ఫలితం మాత్రం మీకు అనుకూలంగానే ఉంటుంది. శనైశ్చరుడు మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధగా వ్యవహరించొద్దు. సమయపాలన పాటించడం అవసరం. అన్నదమ్ములతో సఖ్యత పెరుగుతుంది. రుణ బాధలు తీరుతాయి. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. వివాహాది శుభకార్యాలు ముందుకు సాగుతాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు హాజరవుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. సంయమనంతో నిర్ణయాలు తీసుకోవడం అవసరం.

**శని, రాహువు అనుగ్రహం అవసరం. తరచూ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించండి. దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.**

### సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఆరోగ్యం విషయంలో జాగ్రత్త వహించాలి. తలపెట్టిన పనులు ఏకాగ్రతతో పూర్తిచేస్తారు. సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవాలి. ఖర్చుల నియంత్రణ అవసరం. కుటుంబ పెద్దల సూచనలు పాటించాలి. వివాదాలకు దూరంగా ఉండండి. తలపెట్టిన పనులు పూర్తి చేయడంలో మనసు పెట్టండి. విద్యార్థులు చదువులో రాణిస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా కొనసాగుతాయి. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. అయితే, ఖర్చులు కూడా పెరగవచ్చు. భూములు, వాహనాల మూలంగా ఖర్చులు ఉంటాయి. ఉత్సాహంతో పనులు చేస్తారు. కొత్త పరిచయాలతో కార్యసిద్ధి ఉంది. ఆత్మీయులతో సత్సంబంధాలు ఉంటాయి. ముఖ్య విషయాల్లో జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలి. భూములు, వాహనాల విషయంలో జాగ్రత్త అవసరం. పాత బాకీలు వసూలు అవుతాయి. కుటుంబంలో సంతృప్తికర వాతావరణం ఉంటుంది. అనవసరమైన చర్చల కారణంగా మనశ్శాంతి కరువవుతుంది. రాబడి పెంచుకునే ప్రయత్నాలు చేస్తారు.

**శని, రాహువు, కేతువు మిశ్రమ ఫలితాలు ఇస్తారు. దుర్గాదేవి ఆలయాన్ని తరచూ సందర్శిస్తే మేలు జరుగుతుంది.**

### కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

సమాజంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. పలుకుబడితో పనులు పూర్తవుతాయి. కుటుంబంతో సంతోషంగా ఉంటారు. పెద్దల సలహాలను పాటిస్తారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. ప్రయాణాలు అనుకూలిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. నలుగురికి సాయం చేస్తారు. వ్యాపారులకు మంచి సమయం. ఆర్థిక పరమైన సమస్యలు తీరుతాయి. కొత్త పెట్టుబడుల విషయంలో ఆచితూచి వ్యవహరించడం అవసరం. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. అవసరానికి డబ్బు చేతికి అందుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం. చదువులో రాణిస్తారు. బంధువులతో పనులు నెరవేరుతాయి. కుటుంబ పెద్దల సలహాలను పాటిస్తారు. ఉద్యోగులకు తోటివారితో కొన్ని ఇబ్బందులు ఉండవచ్చు. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. ఖర్చుల నియంత్రణ అవసరం. ధికారుల అండదండలతో కొన్ని సమస్యల నుంచి బయటపడతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారు. ఏడాది చివరిలో గృహయోగం ఉన్నది. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది.

**శని మిశ్రమ ఫలితాలు ఇస్తాడు. ఆంజనేయస్వామి ఆలయాన్ని, శివాలయాన్ని సందర్శించండి.**